ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
తూర్పుగోదావరి
16+4
బుధవారం 18 జూలై 2018



కార్యక్రమంలో మాట్లాడుతున్న జేఎన్టీయూకే ఇన్‌చార్జ్ వీసీ ప్రొఫెసర్ రామకృష్ణారావు

### టెట్రాసాఫ్ట్ కంపెనీతో...

# జేఎన్టీయూకే అవగాహన ఒప్పందం

**జేఎన్టీయూకే, జూలై 17:** అమెరికాకు చెందిన టెట్రాసాఫ్ట్ కంపెనీతో జేఎన్టీయూకే అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు వర్శిటీ పీఆర్వో ప్రొఫెసర్ సీహెచ్ సాయిబాబు తెలిపారు. వర్శిటీలోని వీసీ సమావేశం హాలులో జేఎన్టీయూకే అధికారులు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసి మార్చుకున్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ వీసీ ప్రొఫెసర్ రామకృష్ణారావు, టెట్రాసాఫ్ట్ కంపెనీ సీటీవో సూర్యతమ్మిరాజు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వీవీ సుబ్బారావు, ఇంక్యుబేషన్ సెంటర్ డైరెక్టర్ ప్రొఫెసర్ జేవీఆర్ మూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూర్యతమ్మిరాజు మాట్లాడుతూ ప్రాపంచిక సవాళ్లను ఎదుర్కొనేలా విద్యార్థులకు శిక్షణనివ్వడంలో టెట్రాసాఫ్ట్ ఘనత సాధించిందన్నారు. అనంతరం రామకృష్ణారావు మాట్లాడుతూ ప్రస్తుతం నెలకొన్న నైపుణ్యాల కొరతను అధిగమించేందుకు ఇటువంటి అవగాహన ఒప్పందాలు ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో రెక్టార్ పూర్ణానందం, ఓఎస్‌డీ కేవీ రమణ, డీపీపీ ప్రొఫెసర్ సీహెచ్ సత్యనారాయణ, ఆదిత్య విద్యా సంస్థల వైస్ చైర్మన్ సతీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.